ఎ.వై. ఇంగ్లీషు మీడియం స్కూల్
సమాచార పత్రిక

ఫోన్: 08814-252478, సెల్: 09849154629
గుంపర్రు పోస్టు, దొడ్డిపట్ల, ప.గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 534266 ఇమెయిల్: yahweh@vsnl.com (Tony Suckla)

వాల్యూమ్ : 1; ఇష్యూ: 2 For Private Circulation Only ఏప్రియల్ 2008

# ఇంగ్లీషు మీడియం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ఉచితం. మరియు చాలా పాఠశాలల్లో ఉచిత మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కలదు. భోజనం మరియు ఇతర ప్రయోజనాల వలన అనేకమంది ప్రభుత్వపాఠశాలల్లో ప్రవేశించుటకు సముఖత చూపుతున్నారు. ఐతే ఎవరైనా డబ్బు చెల్లించి ప్రైవేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ఎందుకు చేర్పిస్తారు?

ఇప్పుడు ఇంగ్లీషు అంతర్జాతీయ భాష. భారతదేశంలో ఉన్న చాలా ఉన్నత విద్యాలయాలలో ఇంగ్లీషు భాషా జ్ఞానం చాలా అవసరం. ధారాళముగా ఇంగ్లీషు భాషా జ్ఞానం కలిగిన వ్యక్తి ఎక్కడ అయినా ప్రయాణంలోకాని, పనిలోగాని, వేరే రాష్ట్రంలోగాని, వేరే దేశంలోగాని మనగలడు మరియు అభివృద్ధిచెందుటకు సమర్ధుడు. వివిధ విజ్ఞాన శాస్త్రాలు, ఆధునిక సాంకేతిక శాస్త్రాలు అధ్యయనం చేయుటకు ఇంగ్లీషు భాష పట్ల సరియైన అవగాహన కలిగియుండటం చాలా అవసరం. ఇంగ్లీషు తెలిసినంత మాత్రాన జీవితంలో విజయం సాధించినట్లు కాదు. అయినప్పటికీ ఈ జ్ఞానం మీ పిల్లలకు భవిష్యత్తులో సామాజిక, మానసిక, ఆర్థిక అభివృద్ధికి ప్రయోజనకారిగా ఉంటుంది.

మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డా॥బి. ఆర్. అంబేద్కర్ మరియు ప్రముఖ రాజకీయ నాయకులందరూ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లోనే విద్యను అభ్యసించారు. గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు డా॥వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో మాత్రమే బోధించవలెనని సిఫారసు చేసినారు. కాని ఈ సిఫారసు అమలు కాలేదు. ఎందుచేతననగా ఇంగ్లీషులో మాట్లాడే అర్హత కలిగిన ఉపాధ్యాయుల కొరత వలన అది అమలు కాలేదు. నిజంగా ప్రైవేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో చదువుట ఖర్చుతో కూడిన పని. కాని మీరు వెచ్చించిన ధనం వలన మీ పిల్లలు భవిష్యత్తులో అనేక రెట్ల ప్రతిఫలమును పొందగలరు. ఒక వ్యక్తికి ఈ భాషను గూర్చిన పరిజ్ఞానం సరిగాలేనిచో, దాని ప్రభావం అతని జీవితములో తీవ్రంగావుంటుంది. తెలుగు మీడియంలో చదివినప్పటికి కొంతమంది తరువాత ఇంగ్లీషును నేర్చుకొనుట అనునది వాస్తవము. కాని చిన్ననాటి నుండి ఇంగ్లీషు మీడియంలో చదివిన వారితో సమానంగా తెలుగు మీడియంలో చదివి ఇంగ్లీషు నేర్చుకొనిన వారు మాట్లాడలేరు. మా ఎ.వై. ఇంగ్లీషు మీడియం పాఠశాల, మీ పిల్లలు వారి జీవితంలో పై తరగతులకు పునాది వేయుటకు మరియు వారికి ఉన్నత ప్రామాణిక ఇంగ్లీషు విద్యను అందించుటకు కృషిచేయుచున్నాము.

# శారీరక విద్య



స్కూలు పాఠ్యపుస్తకాలలో ఉన్నటువంటి మానసిక విద్యయే కాకుండా శారీరక అలవాట్లు కూడా విద్యార్థియొక్క ఎదుగుదలలో చాలా ప్రాముఖ్యతను కలిగియున్నవి.

యవే మానవుని యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించినట్లుగా లేఖనాలలో కనుగొనగలము. మంచి ఆరోగ్యం లేకుండా ఏ మానవుడు సుఖంగా తన జీవనాన్ని సాగించలేడు. అందువలన బైబిలులో అనేక ఆరోగ్య సూత్రములు యవే మన కొరకు ఇవ్వడం జరిగింది. యిర్మియా 6:16లో యవే ఈలాగు సెలవిచ్చుచున్నాడు, "మార్గములలో నిలిచి చూడుడి. పురాతన మార్గములను గూర్చి విచారించుడి. మేలు కలుగు మార్గమేది అని అడిగి అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును." ఐతే యావె సెలవిచ్చినట్లుగా పురాతన మార్గములే మంచి మార్గములు. కనుక మనము దానిలోనే నడువవలెను. ఈ సూత్రాన్ని ముడిబియ్యం లేదా తెల్లబియ్యంకు అన్వయిద్దాం.

భారతదేశంలో చాలా వరకు అందరూ తెల్లబియ్యాన్నే తినుచున్నారు. కాని వేల సంవత్సరాల క్రితం ప్రతి ఒక్కరు ముడిబియ్యాన్నే తిన్నారు. రాను రాను అనేక పరికరాలను ఉపయోగించి 1860 సంవత్సరంలో స్కాట్లాండులో తెల్లబియ్యాన్ని కనుగొనడం జరిగింది. టిమ్.ఒ.డొన్నెల్ మార్కెటింగ్ డైరెక్టర్ లాడ్‌బర్గ్ ఫేమిలి ఫామ్స్ కాలిఫోర్నియా, యు.ఎస్.ఎ. కంపెనీవారు దీన్ని పరిచయం చేస్తూ "తెల్లబియ్యాన్ని పరిచయం చేయడానికి ముఖ్య కారణం ఏమంటే ముడి బియ్యం కన్నా తెల్లబియ్యం తక్కువ సమయంలో వండుటకు అనుకూలంగా ఉండుట వలన ఈ తెల్లబియ్యాన్ని ఇష్టపడ్డారు. తెల్లబియ్యంగా తయారు కాకముందు అంతా ముడి బియ్యమే. అది క్రమక్రమంగా మారి పిమ్మట తెల్లబియ్యంగా మార్చబడుతుంది. ఈ క్రమ పద్ధతిలో బియ్యంపై ఉన్నటువంటి పొట్టు మాత్రమే కాకుండా చాలా పోషక పదార్థములు, చాలా వరకు పీచు పదార్థం మొత్తం తొలగించబడుతుంది. 90% అమెరికన్ కంపెనీలు తెల్లబియ్యంలో తొలగించబడిన పోషక విలువలను తిరిగి పునరుద్దరించుటకు కృషిచేయుచున్నవి. కాని భారతదేశంలోవున్న పద్ధతి ప్రకారం వండే ముందు బియ్యాన్ని నీటిలో నానబెట్టడం వలన దానిలో ఉన్న పోషక విలువలన్నీ పోతాయి. మిగతా పోషక విలువలు మరపట్టించడం వలన పోతాయి. చివరకు 55% అసలైన ధాన్యము మిగులుతుంది.

(తరువాయి భాగం రెండవ పేజీలో)

**బలవర్థక తెల్లబియ్యం మరియు ప్రకృతి సిద్ధ ముడిబియ్యంలో పోషక విలువల పోలిక:**

తెల్లబియ్యంలోకన్నా ముడిబియ్యంలో 19% ప్రోటీన్లు , 349% పీచుపదార్థం, 86% రిబోఫ్లేవిన్ (B2) 33% నియాసిన్ (B3), 185% విటమిన్ B6, 144% ఫోలాసిన్, 203% విటమిన్ E, 219% మెగ్నీషియం, 147% ఫాస్పరస్, 139% పొటాషియం, 37% సెరీనియం, 25% థయామిన్ (B1) మొదలగునవి అధికంగా కలవు. కాని ఇది పొడుంలాగ ఉండి తెల్లబియ్యంపై చల్లుతారు. ఈ తెల్లబియ్యాన్ని వండే ముందు నీటిలో కడిగినపుడు ఈ పిండి పదార్థం ఎక్కువశాతం పోతుంది. తెల్లబియ్యాన్ని మనం తీసుకునేటపుడు ముడిబియ్యంలో కన్నా తెల్లబియ్యంలో 400% తక్కువ థయామిన్ ఉంటుంది. (ఈ వివరాలు హిందూయిజం టుడే నవంబరు/డిశంబరు-2001 నుండి సేకరించడ మైనది). జార్జ్ మెటల్‌జెన్ సంస్థవారు తెలియజేసినదేమనగా ముడిబియ్యంలో కన్నా తెల్లబియ్యంలో 30 నుండి 60% తక్కువ ఐరన్ కలదని తెలియజేసారు. ముడిబియ్యంలో మనకు అవసరమైనటువంటి ప్రకృతి సిద్ధమైన తవుడు పదార్థం ఉంటుంది. దానిని బి.సిటాస్టిరల్ అంటారు. ఇది రక్తంలో క్రొవ్వుశాతాన్ని మరియు ప్రేగులలో కలిగే కేన్సర్‌ను రాకుండా అరికడుతుంది. ఆహారంలో పీచుపదార్థాన్ని తీసుకున్నట్లయితే మలబద్ధకం మరియు ఇతర ప్రేగుల సమస్యలను అనగా మూలవ్యాధి లాంటివి రాకుండా సహాయం చేస్తుంది.

ఎ.వై. ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మేము భోజన సౌకర్యం అతి తక్కువ ధరలో నెలకు విద్యార్థికి కేవలం 40 రూపాయలకే అందిస్తున్నాం. మీ పిల్లలకు కూడా ఈ భోజన సదుపాయాన్ని ఇప్పించవలెనని మీరు ఆశిస్తున్నట్లయితే, పాఠశాల యాజమాన్యంను సంప్రదించవలెను.



పిల్లలతో భోజనాన్ని స్వీకరిస్తున్న బ్రదర్ టోనీ



నాల్గవ తరగతి పిల్లలతో బ్రదర్ టోనీ

## ఎ.వై. ఇంగ్లీషు మీడియం స్కూలులో పంచదార వాడకం నిషేధించడమైనది.

ఈ పంచదార కృత్రిమంగా తయారుచేయబడిన పదార్థం. దీనిలో అన్ని విటమిన్లు, మినరల్స్, పీచుపదార్థం, ప్రొటీన్లు, నీరు మరియు ఇతర పోషక పదార్థాలు అన్నీ తొలగించబడతాయి. ఈ పంచదార చాక్లెట్లలో, స్వీట్స్‌లో, కూల్‌డ్రింక్స్‌లో కొట్లలో లభించే బిస్కెట్లలో ముఖ్యంగా వాడతారు. వీటిని ఎక్కువగా వాడటం వలన పంటి సమస్యలు, దయాబెటీస్, స్థూలకాయం ఏర్పడి ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయించు చున్నారు.

అందువలన మేము తల్లిదండ్రులకు చేసే విజ్ఞప్తి ఏమనగా మీ పిల్లల మంచి ఆరోగ్యం కొరకు చాక్లెట్లు, బిస్కెట్లు, కూల్‌డ్రింక్స్ ఇవ్వవద్దని మనవి చేస్తున్నాము. ఒకవేళ అటువంటివి కనుక పాఠశాలకు తీసుకు వచ్చినట్లయితే తక్షణమే వాటిని నిషేదిస్తాము. ఏమైన కార్యక్రమములు జరుపుకునేటపుడు పిల్లలకు మేము ఆరోగ్యానికి సంబందించిన పండ్లు, కాయలు అనగా అరటిపండ్లు, కొబ్బరికాయ, ద్రాక్షపండ్లు, వేరుశనగగుళ్ళు లాంటివి ఇవ్వటం జరుగుతుంది.

## యూనిట్ టెస్ట్ - IV లో అధిక మార్కులు సాధించినవారు.





**ఎ. భూమిక** **ఎస్. మేఘన**

నర్సరీ విద్యార్థుల సంఖ్య (25)





**జి. సతీష్** **ఇ. మహేష్**

అప్పర్ కిండర్ గార్టెన్ విద్యార్థుల సంఖ్య (6)





**యమ్. మాధవి**

లోయర్ కిండర్ గార్టెన్

విద్యార్థుల సంఖ్య (16)

**బి. జ్యోతి**

1వ తరగతి

విద్యార్థుల సంఖ్య (14)





**వి. కోమలి**

2వ తరగతి

విద్యార్థుల సంఖ్య (8)

**పి. సాయి దుర్గ**

3వ తరగతి

విద్యార్థుల సంఖ్య (5)





**జి. మహిమరాజు**

4వ తరగతి

విద్యార్థుల సంఖ్య (4)

**జి. రమేష్**

5వ తరగతి

విద్యార్థుల సంఖ్య (2)

# ఆత్మీయ జ్ఞానం

సామెతలు 9:10లో బైబిలు తెలియజేయునదేమనగా యవే యందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు మూలము. మరియు పరిశుద్ధ ఎలోహీంను గూర్చిన తెలివియే వివేచనకు ఆధారం. సమస్త మానవాళి ఈ నిత్యజీవానికి సంబంధించిన జ్ఞానం కలిగియుండటం మరియు దానిలో ఎదగటం ఎంతైనా అవసరం. తనకు తానుగా ఉన్నవాడు అయిన ఈ సృష్టికర్త ప్రపంచాన్నంతటిని ఆరు దినములలో సృజించి ఏడవ దినమున విశ్రమించెను. ఈ యవే అను పేరు హెబ్రీ పేరు. దీని యొక్క అర్థం ఏమనగా నిత్యుడు (లేదా) తనకు తానుగా ఉన్నవాడు. వారమునకు ఏడు దినములు అను దానికి ఋజువు బైబిలులోని మొట్టమొదటి అద్యాయంలో వివరించబడింది. అదేమనగా సర్వశక్తిమంతుడైన సృష్టికర్త ఆరు దినములో ప్రపంచాన్ని సృష్టించి ఏడవ దినమున విశ్రమించెను. ఈ పద్దతి సృష్ట్యాది నుండి తరతరములకు సంక్రమించి ఇప్పటి వరకు ఈ సృష్టికి జ్ఞాపకార్థంగా ప్రపంచంలోని అన్ని దేశాలవారు వారానికి ఏడు దినములను అనుసరిస్తున్నారు. ఈ ప్రాచీన పద్ధతిని గౌరవిస్తూ, ఎ.వై. ఇంగ్లీషు మీడియం స్కూలు వారంలో ఐయిదు రోజులు స్కూలును జరిపి ఏడవ దినమైన శనివారం ఆత్మీయ ఉపశమన సమయంగా ఆచరిస్తున్నాము. ఈ విధంగా వారంలో ఐయిదు దినములు స్కూలు అనునది అమెరికా ప్రభుత్వం పాఠశాలలో ప్రైమరీ నుండి సెకండరీ స్థాయి వరకు అనుసరిస్తున్నారు. మరియు కొన్ని భారత కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో కూడా ఈ పద్దతిని అనుసరిస్తున్నారు.

## 2007-2008 విద్యాసంవత్సరపు ఫోటోలు



నర్సరీ మరియు కిండర్‌గార్టెన్



1వ తరగతి



రెండవ తరగతి



మూడు, నాలుగు మరియు అయిదవ తరగతి

## ప్రాముఖ్యమైన స్కూలు తేదీలు మరియు కార్యక్రమములు :

**వార్షిక పరీక్షలు 2008, ఏప్రియల్ 14 నుండి 25 వరకు.**

ఏప్రియల్ 24వ తేదీన తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమము జరుగును. ఈ కార్యక్రమం సాయంత్రం గం॥7.30ని॥ ప్రారంభించబడును. ఈ కార్యక్రమమునకు తల్లిదండ్రులనందరినీ ఆహ్వానించుచున్నాము. కార్యక్రమం అనంతరం భోజనసదుపాయం ఏర్పాటు చేయడమైనది.

పాఠశాల ముగియు తేదీ ఏప్రియల్ 30, 2008. సంవత్సరాంత పరీక్షల ఫలితాలు ఆ దినమున ఇవ్వబడును. ఈ ఫలితములు ఇచ్చేముందు విద్యార్థులు వారి వారి ఫీజులు తప్పక చెల్లించవలెను.

వచ్చే 2008-09 విద్యా సంవత్సరం జూన్ 16, 2008న స్కూలు తిరిగి ప్రారంభించబడును. అడ్మిషన్లు జూన్ 9న జరుగును. జూన్ 16కు ముందుగా పాఠశాలలో చేరినచో అడ్మిషను ఫీజులో సగం రాయితీ ఇవ్వబడును.

**డిస్కౌంట్ ఇవ్వబడును:** ప్రస్తుతం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు కొత్త విద్యార్థులను మా పాఠశాలలో (ఎ.వై. ఇంగ్లీషు మీడియం)లో చేర్పించినచో మీ పిల్లల పుస్తకముల ధరలో 50 రూపాయలు రాయితీ ఇవ్వబడును. ఈ రాయితీని పొందవలెనంటే ప్రస్తుత విద్యార్థుల తల్లిదండ్రులు క్రొత్తగా జాయిన్ అయ్యే విద్యార్థుల తల్లిదండ్రుల వివరములను శ్రీమతి పి. స్వర్ణ గారికి ముందుగా తెలియజేయవలెను.

## ఉపాధ్యాయుల వివరాలు:



ఎ. సత్య



ఎ. రిబ్కా

సత్య మరియు రిబ్కా వీరిరువురు అక్కాచెల్లెళ్ళు. వీరు మా పాఠశాలలో మూడు సంవత్సరముల నుండి బోధించుచున్నారు. వీరు గుంపర్రు గ్రామానికి చెందినవారు. సత్య పాలకొల్లులో కెమిస్ట్రీలో బి.ఎస్‌సి. డిగ్రీని పొందారు.

రిబ్కా తెలుగు ప్రధాన సబ్జెక్టుగా బి.ఎ.లో మూడవ సంవత్సరం చదువుచున్నారు. వీరిరువురు ఇంగ్లీషు మాట్లాడగలరు. వ్రాయగలరు. సత్య మొదటి తరగతి విద్యార్థులకు బోధించెదరు, అంతేకాకుండా అన్ని తరగతుల వారికి లెక్కలు బోధించుటలో సహాయము చేస్తారు. స్కూలు ముగిసిన అనంతరం వేరే విద్యార్థులకు కూడా ట్యూషన్ చెబుతారు.

రిబ్కా రెండవ తరగతి విద్యార్థులకు బోధించెదరు మరియు బోధించడమన్నా పిల్లలన్నా ఆమెకు చాలా ఇష్టం.

## అనుదిన కార్యక్రమాలు




కంప్యూటర్ గురించి బోధిస్తున్న రాజు



పిల్లలను ఆటోలో తీసుకెళుతున్న అక్విల్ల



భోజనాన్ని సిద్ధపరుస్తున్న లక్ష్మి మరియు కనకరత్న





భోజనాన్ని వడ్డిస్తున్న వజ్రమ్మ